# ఒకరి మేలు కోరుకో

- ఎ. అన్నపూర్ణ

"హల్లో గుడ్ మాణింగ్ ఎవ్విరి బడీ..." సితార కంపెనీలో అడుగుపెడుతూ విష్ చేసింది కొలీగ్స్‌ని.

"గుడ్ మాణింగ్... బదులిస్తూ తార వైపు చూసిన వారంతా ఒక్కక్షణం, వింతగా చూస్తూండిపోయారు. అమెరికానుంచి వచ్చిన సితార కొత్త అందాలతో మెరిసిపోతోంది. సితార మేనేజర్‌ని కూడా విష్ చేసి, బాస్ రూమ్‌లోకి వెళ్ళింది.

ఈవిడ ఎవరు? పక్కనున్న బిందూని అడిగిది మాలిని.

'ఆవిడే సితార అనీ... అమెరికా వెళ్ళిందనీ... చెప్పాను కదా! ఇప్పుడు తిరిగి వచ్చింది" చెప్పింది బిందూ.

"మరి వెళ్ళి నాలుగు నెలలు దాటినట్టుందే, అన్ని రోజులు లీవ్ ఇస్తారా? అడిగింది మాలిని.

"ఆవిడ బాస్ ఫేవరేట్‌లే... రోజులేమిటీ సంవత్సరమైనా, ఆమెగారి జాబ్ పదిలంగా వుంటుంది". చెప్పింది బిందూ నిష్టూరంగా.

మాలిని కొత్తగా ట్రాన్స్‌ఫరై వచ్చింది. ఆమె వచ్చేసరికి సితార లేదు. అందువలన సితార గురించి బిందూని అడిగి తెలుసుకుంది.

అక్కడ అందరికీ సితారంటే జలసీయే! బాస్ విదేశాల్లో వున్న కంపెనీ వర్క్ ఏది వున్నా, సితారనే పంపిస్తారు. ఏం మనకి మాత్రం ఆవిడపాటి ఎక్స్‌పీరియన్స్ లేదా? మనందరికీ తలో ఛాన్స్ ఇవ్వచ్చుకదా? ఇవ్వరు. ఇద్దరికీ ఏమైనా పర్సనల్ కాంటాక్ట్ వున్నాయేమో! కూడా వెళ్ళి, ఆవిడగార్ని దిగబెట్టి, నెలరోజులుండి వస్తూంటాడు బాస్. మనకైతే ఆయనేమీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. మరి, భార్యామణి ఎలా సహిస్తోందో. మరొకరైతే ఈపాటికి తెగతెంపులు చేసుకునేదే... సితార అన్నా, బాస్ అన్నా కిట్టని వారంతా చాటుగా ఇలా అనుకుంటూ వుంటారు.' మరింత వివరంగా చెప్పింది బిందు, తర్వాత, మాలినితో.

ఈ మాటలతో బిందూ బుద్ధి ఏమిటో తెలిసి వచ్చింది మాలినికి. "సితార చాలా అందంగా వుంటుంది. అందమంటే కేవలం ఆకర్షణే కాదు. బిహేవియర్. ఎవరితోనైనా మాట్లాడే విధానం. వర్క్ సిన్సియారిటీ, మేనర్స్ అంటూ మెచ్చుకుంది మాలిని.

"మాలినీ" మొదట్లో మేము కూడా అలాటి నిర్ణయానికే వచ్చాం. రానురాను తెలిసి వచ్చింది. ఇక అందం, ఆకర్షణా గురించి నీకు తెలియదు. ఇదంతా, వెళ్ళినప్పుడల్లా అమెరికాలో ఆవిడ చేయించుకునే కాస్మెటిక్ సర్జరీ ప్రభావం. అమెరికాలో సితార శాలరీ డాలర్స్‌లో వుంటుంది. ఇక్కడ శాలరీ బ్యాంక్‌లో పిల్లల్ని పెడుతూవుంటుంది. పెళ్లీ, పిల్లలూ, సంసారం అంటూ ఏరకమైన బాధ్యతలూ లేవు. ఫ్రీబర్డ్. పేరెంట్స్ అంటూ వున్నారో, లేదో తెలియదు. బహుశా వారిది ఇంటర్ కాస్ట్ మేరేజ్ అనుకుంటా. అదీ సక్రమమో, అక్రమమో తెలియదు. నేను ఇలా చెప్పినట్టు ఎవరితో అనకు. మనకెందుకొచ్చిన గొడవ..." చెప్పేది ఏదో చెప్పేసి... నా కెందుకూ అంటున్న బిందు మనస్తత్వం చిరాకు కలిగించింది మాలినికి.

## అక్షయ తూణీరాలు

ఇజాలకి కట్టుబడకుండా
నిజాలు చెప్పే
కలం యోధులకి
అక్షరాలే ఆయుధాలు
పత్రికలే
అక్షయ తూణీరాలు

- డి. శ్రీనివాస దీక్షితులు

ఆ తర్వాత ఎప్పుడూ బిందుతో, సితార గురించి మాట్లాడలేదు మాలిని.

"హల్లో మాలినీ! మీరు కొత్తగా వచ్చార్ట. ఇక్కడంతా బాగుందా? కంపెనీ వాతావరణానికి అలవాటు పడ్డారా.." అంటూ అభిమానంగా పలుకరించింది సితార.

"అవునండీ. నేను వచ్చేసరికి మీరు లేరు. కంపెనీ కొత్తగానీ, హైదరాబాద్ అలవాటే. అన్నయ్య ఇక్కడే వుంటాడు. అప్పుడప్పుడు వచ్చేదాన్ని. మీరు ఎక్కడ వుంటున్నారు?" అడిగింది మాలిని. సితార, తనుండే ప్లేస్ చెప్పింది. అప్పుడప్పుడు పలకరిస్తూ, వర్క్‌లో ఏమైనా అవసరం అయితే హెల్ప్ చేస్తూ, హుందాగా తనపనేదో తాను చేసుకుంటూ, ఫ్రెండ్లీగా వుండే సితారంటే మాలినికి ఇష్టం ఏర్పడింది. సితార వచ్చేవరకూ, వెంట తిరుగుతూ, తనతోనే క్లోజ్‌గా వుండే మాలిని, సితారతో ఫ్రెండ్‌షిప్ చేయడం బిందుకి నచ్చలేదు. సితార గురించి ఎన్ని చెప్పినా, ఆవిడగారు మాత్రం సితారకి సపోర్ట్. ఎప్పుడో తార ఫారిన్ వెళ్ళినప్పుడు, చెబుతా నీ పని..' అనుకుంది బిందు. ఈ అసూయ, ద్వేషాలు తెలియనీయకుండా, పైకి మామూలుగా నటించసాగింది, మాలినితో.

"మాలినీ...! నువ్వు నాతో క్లోజ్‌గా వుండాలని ఎందుకు అనుకున్నావ్. అంతా నాకు దూరంగా వుండాలనే ప్రయత్నిస్తారు". అంది సితార ఓ సారి.

"సితారా! వాళ్ళంతా నీ గురించి అనుకునేది వేరు. నేను అనుకునేది వేరూను. నీ పర్సనాలిటీ నాకు నచ్చింది. నీ దగ్గర వర్క్ చేస్తుంటే చాలా విషయాలు తెలుసుకోగలిగాను. నేను మంచి పేరు తెచ్చుకోవాలంటే, నీ కోఆపరేషన్ ఎంతగానో ఉపకరిస్తోంది. అదీకాక ఒకో మనిషికి దగ్గర కావాలని పిస్తుంది. మరి కొందరికి దూరంగా వుండాలని పిస్తుంది" అంది మాలిని.

'థాంక్స్ మాలినీ! నన్ను పూర్తిగా అర్థం చేసుకున్నావ్. బాస్‌కీ నాకూ మధ్య ఏదో సంబంధం వుందనీ, అందుకే ఫారిన్ వెళ్ళే ఛాన్స్ నాకు ఇస్తారనీ, నా మీద వచ్చే కామెంట్స్, ఎన్నో... నాకూ తెలుసు మాలినీ! అనుకోనీ. నాకు వచ్చే నష్టం లేదు. నేను ఎవర్నీ కేర్ చేయను." అంది సితార.

"సితారా! ఇదిగో ఈ, నీ ఆత్మవిశ్వాసమే, నేనూ నేర్చుకుంటున్నాను నీలాటి వారి సాహచర్యం ఉపయోగమే కానీ, నిష్ఫలం కాదు. అందర్నీ మనం మార్చలేం. బాగుచెయ్యలేం. నిన్ను మెచ్చుకుంటే సహించలేరు. నీ అభివృద్ధి వాళ్ళందరికీ కంటగింపుగా వుంది. బాస్ నీ టాలెంట్ గుర్తించి బాధ్యతలు అప్పగించారు". అంది మాలిని.

"అలా తెలుసుకున్న దానివి నువ్వే! బాస్, నన్నీ కంపెనీకి తీసుకువచ్చి, వీళ్ళందరికీ పరిచయం చేస్తూ, నా గురించి కొన్ని విషయాలు చెప్పారు. అయినా వాళ్ళు నమ్మడంలేదో, అసూయ కారణమో.... నేనంటే ఇష్టం మాత్రం లేదు. నీ గురించి బాస్‌కి మంచి రిపోర్ట్ వచ్చింది. నాతోబాటూ, నిన్నూ ఆయన మెచ్చుకుంటారు. నాతో ఈ విషయం చాలాసార్లు చెప్పారు." అది సితార.

'నిజంగానా సితారా! బాస్‌కి నా మీద మంచి ఇంప్రెషన్ కలిగింది. చాలు. ఇదే నాకొక రివార్డ్.' ఆనందంగా అది మాలిని.

"మాలినీ! నీతో నా కథ చెబుతాను. తెలిసిన వాళ్ళెవరూ నా మంచి గురించి నీకు చెప్పరు. ఎందుకంటే నువ్వు, నా వైపు వున్నావుగా మరి! అందుకు. ఈ రోజు నిన్ను మొదటిసారి మా యింటికి తీసుకువెడుతున్నాను." అంటూ

## బోర్

**తా**గటానికి
గుక్కెడు నీళ్ళు
ఇవ్వలేని బోర్
పసిపిల్లల
ప్రాణాలు తీసే
బడా చోర్

**- డి. శ్రీనివాస దీక్షితులు**

తీసుకువెళ్ళింది సితార.

ఎప్పుడూ, శరీరం కనిపించకుండా, సల్వార్ సూట్, లేదా ఫుల్ హాండ్ షర్ట్, ప్యాంట్ వేసుకునే సితారను, అమెరికా వెళ్ళడం, రావడంతో ఈవిడగారి ట్రెండ్ మారిపోయింది. శారీ కట్టుకోదు. మొహంతప్ప, ఏమీ కనబడనీయదు, చేతులకు గ్లవ్స్ వేసుకుంటుంది. పాదాలకు సరేసరి. ఎప్పుడూ సాక్స్, షూస్ వేసుకునే వుంటుంది. మే నెల అయినా అంతే! ఎందుకంటావ్... అని ఒకరంటే, నాతో చెప్పించాలనా, అవన్నీ తీపి గురుతులేమో... ఎవరికీ కనబడకూడదని, 'అంటూ వల్గర్‌గా, స్టాఫ్ మాట్లాడుకుంటూంటే చాలాసార్లు మాలిని చెవిలో పడ్డాయి. 'ఛీ. ఏం మనుషులు.. చదువుంది. బాధ్యతగల ఉద్యోగాలు చేస్తున్నారు. కానీ సంస్కారం మాత్రం ఆవగింజంత లేదు. శరీరం కనిపించేలా డ్రస్ చేసుకుంటే 'బాస్‌ని ఆకర్షించడానికి' అంటారు. నిండుగా వేసుకుంటే ఇలా కామెంట్ చేస్తారు. అసలు నిండుగా వుండే సితార డ్రస్ గురించి చెడుగా మాట్లాడాలని ఎందుకు అనిపిస్తుందో వీళ్ళకు' అనుకుంది మాలిని బాధగా.

పొందికగా, నీట్‌గా సర్దిన సింగిల్ బెడ్ రూమ్ ఫ్లాట్ అది. ఆల్బమ్ చేతికిచ్చి 'ఇప్పుడే వస్తాను. చూస్తుండు' అంటూ లోనికి వెళ్ళింది సితార.

ఆల్బమ్‌లో సితార చిన్నప్పటి ఫోటోల నుంచి, ఇప్పటి వరకూ స్కూల్, కాలేజి, ఇక్కడి కంపెనీ స్టాఫ్, అమెరికాలో స్టాఫ్‌తోనూ, ఎన్నో ఫోటోలున్నాయి. అన్ని ఫోటోలలో రకరకాల డ్రస్‌లతో వున్న తార, రీసెంట్ ఫోటోల్లో మాత్రం ఫుల్ డ్రస్‌తో, ఇప్పటిలా వుంది. తల్లీ-తండ్రితో తీయించుకున్న ఫోటో, అదీ చిన్నప్పటిది ఒక్కటి మాత్రమే వుంది. దానిగురించి అంతగా ఆలోచించని మాలిని, అమెరికాలో ఫోటోలో కనిపించే వింత ప్రదేశాలు, అందమైన లోకేషన్స్‌ని ఆసక్తిగా చూసింది.

మాలిని స్నానం చేసి, మాక్సీ వేసుకుని వచ్చింది. మొహంకూడా ఏదో తేడా కనిపించింది.

"మాలినీ ఆల్బమ్ చూశావా? అందులో ఎలా వున్నాను? ఇప్పుడెలా వున్నాను?" మాలిని ఒక్కక్షణం ఆమెను చూస్తుండిపోయింది. ఆ తర్వాత మెల్లగా చెప్పింది. 'చాలా తేడా కనిపిస్తోంది'.

"ఎందుకో తెలుసా? చూడు. ఈ శరీరమంతా వచ్చిన మచ్చలు చూడు" నుదుటి నుంచి, పాదం వరకు చూపించింది తార.

"నాకు స్కిన్ కేన్సర్! ఎండ తగలకూడదు. ఎండే కాదు. అసలు వెలుగు నా చర్మానికి సరిపడదు. అందుకే ఎవరికీ ఈ భయంకరమైన శరీరం చూపించలేకనే, ఫుల్ డ్రస్ చేసుకుంటాను. మరి మొహం కవర్ చేయడం ఎలా? దానికి ప్రత్యేకం మాస్క్ తయారు చేసి ఇచ్చారు అమెరికాలో డాక్టర్. ఇది నా సౌందర్య రహస్యమైతే బాస్‌కి నా మీద వుండే అభిమానానికి కారణం ఒక తండ్రికి, బిడ్డపైన వుండే మమకారం లాంటిది. ఆ కథ విను.

నాకు తల్లీ - తండ్రీ ఎవరో తెలియదు. పురిటికందును తెచ్చి పెంచారట ఈ ఫోటోలోని వ్యక్తులే! వాళ్ళు పేదలు. అయినా మమకారంతో పెంచారు. వైజాగ్ సముద్ర తీరంలోని బెస్త దంపతులు. వాళ్ళు వున్నంతలో చదివించాలని స్కూల్లో వేశారు. సముద్ర తీరంలోకి వచ్చే షిప్‌లో తరచుగా వచ్చే ఒక విదేశీ యువకుడు పీటర్ నన్ను చూసి, మా అమ్మానాన్నలకు డబ్బు సాయం చేసి, కాలేజీలో డిగ్రీ వరకూ చదివించి, ఇక్కడే పెళ్ళిచేసుకుని, తీసుకువెళ్ళాడు.

నేను వెళ్ళిన కొద్ది రోజులకే తుఫాన్‌లో చేపల వేటకు వెళ్ళిన అమ్మా-నాన్న లిద్దరూ, సముద్రంలో మునిగిపోయారని కబురు వచ్చింది. వారితో అలా

## దినచర్య

సూర్యుడు
నిద్రలేవక ముందే
విశ్వాన్ని చుట్టచుట్టి
ఇంట్లోకి విసిరేసే
పేపర్‌బోయ్!
నువ్వొస్తే
దినచర్య ప్రారంభం

– డి. శ్రీనివాస దీక్షితులు

బంధం తెగిపోయింది. నన్ను తీసుకు వెళ్ళిన పీటర్ కొద్దికాలం బాగానే చూశాడు. ఆ తర్వాత విసుగెత్తింది కాబోలు, డాన్స్ నేర్పించి అతడి క్లబ్‌లో డాన్స్ చేయమంటూ పట్టుబట్టాడు. ఇంచుమించు నగ్నంగా, దుస్తులు లేకుండా, డాన్స్ చేయమనేసరికి నేను ఎదురు తిరిగాను. కొట్టి, హింసించడం మొదలు పెడితే, ఇంట్లోనుంచి పారిపోయి ఎంబిఏ చేశాను. మరో హోటల్లో పనికి చేరాను. పనిచేస్తూనే కంప్యూటర్ కోర్స్ చేశాను. అప్పుడు బాస్ ఆ హోటల్లో పరిచయం అయ్యారు. నా కథంతా వినిపిస్తే, 'ఇండియా వచ్చేస్తావా?' అన్నారు. మరో రెండు సంవత్సరాలు జాబ్ చేసి అనుభవం సంపాదించి వస్తానని చెప్పాను. ఎందుకంటే కొత్త మనిషిని నమ్మడం మంచిది కాదు. ఈ లోగా ఆయన ప్రవర్తన తెలుస్తుందని! ఆ తర్వాత గ్రహించాను. ఆయన నిప్పులాంటి మనిషని, నిజంగానే, మానవత్వంతో నాకు సాయపడాలనుకుంటున్నాడని అయితే నువ్వు అడగవచ్చు. అమెరికాలో మంచి ఉద్యోగం చేస్తూ, ఇండియా రావాలని ఎందుకు కోరుకున్నావని!

అప్పుడు బాస్ కంపెనీ చాలా నష్టాల్లో వుంది. దాన్ని బాగు చేయాలి. అదే సంకల్పంతో బాస్ నా సహాయం కోరారు. నేను ఎంబిఏ చదవడం, కంపెనీలో పనిచేసిన అనుభవం, నా సిన్సియారిటీ ఇవన్నీ ఆయనను ఆకట్టుకున్నాయి. రిజైన్ చేస్తానంటే అమెరికాలో కంపెనీ నన్ను విడిచిపెట్టలేదు. బాస్‌కి, ఒక ఆలోచన వచ్చింది. ఆ కంపెనీతో టై అప్ చేసుకుంటేనో... అని! అంతే వాళ్ళు అంగీక రించడంతో, బాస్ కంపెనీ నష్టాల్లోంచి బయటపడింది. దీని కంతటికీ నేనే కారణమని ఆయనకు నమ్మకం. నా పట్ల కృతజ్ఞత. వాత్సల్యం. అందుకే అటు అమెరికా వెళ్ళడానికీ, ఇటు ఇండియాలో వుండడానికీ, నాకు అవకాశం ఏర్పడింది. నేను అమెరికన్ సిటిజన్‌ని అయినందువలన, అటు ఇటూ వచ్చి, వెడుతూంటాను. దీన్ని బాస్ బయట పెట్టదల్చుకోలేదు. ఇది కంపెనీ పరువుకి సంబంధించిన సీక్రెట్. అయినంత మాత్రాన, స్టాఫ్ అందరూ సంకుచిత మనస్కులు అయిపోవాలా? ఒక స్త్రీని నీచంగా విమర్శించాలా? అసూయా, ద్వేషాలతో రగిలిపోవాలా? కట్టు, బట్ట, తీరునూ హేళన చేయాలా? దేశంలో విజ్ఞానం వ్యాప్తి చెందినప్పటికీ, మనుషుల ఆలోచన్లు మాత్రం మారవా? 'స్త్రీ-పురుషుడు, అనే భావం తప్పితే, ఒక కంపెనీ అభివృద్ధికి పాటు పడేవారిగా ఎందుకు గుర్తించరో నాకు తెలియదు మాలినీ. ఇదీ నాకథ." అంటూ చెప్పింది సితార.

సితారా..! నీ కథ విన్న తర్వాత నువ్వంటే మరింత గౌరవం కలిగింది. మనమంతా ఒక కంపెనీలో వర్కర్స్‌మి. కంపెనీ అభివృద్ధికి సిన్సియర్‌గా వర్క్ చేయాలి. ఒకరి గురించి

## జానీ నానీలు

సునామీ ప్రళయం - ముంచెత్తింది
ఊరంతా నిలువెల్లా- కులమతాల్ని తప్ప

లైటు వెలుగులో - చలి మంచు తెల్లదనం
దుప్పటి ముసుగులో - క్రూరతనం

అబ్బాయింటి ముందే - పడవలు
కురిసంది వానైనా - వదిలింది మా పిల్లలు

గోడ మీదవి - వట్టి నినాదాలే
చదివితే మరి - చైతన్య వీణానాదాలు

విసురుగా - విసిరేసి వెళ్ళినా
వాడెప్పుడూ నాకిష్టమే - పేపరు బోయ్

చెప్పలేని నిజం - చెప్పకపోయినా
తలపై సూర్యుడు - కాళ్లక్రింద నీడలా

ఓట్లతో ఓడిస్తుంది - ప్రజలయినా
చివరికి ఓటమి - వారిదే

చేతికొచ్చిన పంట - ధర లేదంది
చెట్టంత కొడుకు - కట్నం రమ్మంది

నిద్రది - ఒకటే థియరీ
పడకేదైనా - కునుకు పట్టాలి

నెలలో మొదటి వారం - నవ్వులాట
చివరి వారం - అప్పుకు వెదుకులాట

బ్రతుకులో బాధలు - మోయడానికే
ఇప్పుడు బండెడు - పుస్తకాల శిక్షణ

**- సయ్యద్ జానిబాష**

మరొకరు పట్టించుకోరాదు. ఏమైనా ప్రాబ్లమ్స్ వుంటే డిస్కస్ చేసుకోవాలి తప్పితే, పర్సనల్ మాటర్స్ గురించి అస్సలు ఆలోచించవలసిన పనిలేదు. లైఫ్ ఒకొక్కరిది ఒకోరకంగా వుంటుంది. బ్రతుకు తెరువు కోసం కొందరు ఉద్యోగాలు చేస్తారు. చదివిన చదువుకి, సార్థకత కోసం మరికొందరు ఉద్యోగం చేస్తారు. మారేజ్ లైఫ్నే వదులుకుని, అంకిత భావంతో, కంపెనీ అంటే, ఏ ఒక్కరిదో కాదనీ, స్వంతమనే భావనతో కష్టపడాలి అనుకుంటారు కొందరు. ఇవేమీ కాకుండా, ప్రత్యేకంగా ఆ వ్యక్తి గత జీవితం ఏమిటీ, బాస్కీ, ఈ ఎంప్లాయికీ మధ్య ఏమైనా వుందా? అందుకే ఆ వ్యక్తికి సపోర్ట్ లభిస్తుందా..? అనే ఆలోచనతో వున్నవారు. తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేరు.

ఒక కంపెనీ బాగుపడినా, నాశనం అయినా కొంతవరకూ, ఉద్యోగులకూ బాధ్యత వుంటుంది. కంపెనీలో వున్నంతవరకూ, మరో విషయాన్ని మనసులోకి రానీయకూడదు. కంపెనీ కూడా అందుకు అవకాశం ఇస్తూ, అప్పుడప్పుడు విశ్రాంతి కోసం, కొంత టైమ్ కేటాయిస్తుంది. దాన్ని సద్వినియోగం చేసుకోవడం, కంపెనీ ఉద్యోగుల బాధ్యత. ఈ రోజు ఇండియాలో, విదేశీ కంపెనీలతో సమానంగా ఉద్యోగులకు పేమెంట్ వుంటోంది. ఉద్యోగస్థులమీద అంత ఖర్చుచేసేది, వారి నుంచి సత్ఫలితాలను రాబట్టడానికే.

మాలిని వచ్చిన సంవత్సరంలో కంపెనీ స్థితిగతులను కనిపెట్టింది. కంపెనీలో మూడు వర్గాల ఎంప్లాయిస్ వున్నారు. ఒక వర్గం అసలు ఏమాటా అనిపించుకోరు. అసంతృప్తి వెల్లడి చేయరు. వారి పనేదో వారు, యంత్రంలా చేసుకుపోతారు. అటూ ఇటూ కాని వర్గంలో కొందరు, ఏమీ కామెంట్ చేయరు కానీ, కామెంట్ చేసేవారి వెనక చేరి, ఆసక్తిగా వింటూ, అటూ ఇటూ కబుర్లను చేరవేస్తూ ఎటుపడితే అటు తిరిగి పోతారు. మూడవ వర్గంవారు, సితార, మాలిని లాటి మరో ఇద్దరు మంచి పేరు తెచ్చుకుని, బాస్కి అనుకూలంగా, సహాయపడుతూంటారు.

బిందూకి సితారంటే అయిష్టమే అయినా, ఏమీ చేయలేక పోయింది. మాలిని అంటే మాత్రం కోపం పెంచుకుంది. మాలిని వచ్చిన వెంటనే తనతో బాటే తిప్పుకోగలిగినప్పుడు, సితార వచ్చాక ఎందుకు విఫలమయ్యానా అని, తెగ బాధపడిపోయింది. తన చేత కాని తనమో, తార గొప్పతనమో, అర్థం అయ్యాక, మాలిని మీద కసి పెంచుకుంది. అవకాశం కోసం ఎదురు చూస్తుంది. తారనీ, మాలినినీ విడదీయాలని ప్లాన్ చేయసాగింది.

'బిందూ! మీరు ఒక్కరే మిగిలిపోయారు. ఈరోజు ఆలస్యంగా వచ్చారు మీరు. ఇదుగోనండీ... నా వెడ్డింగ్ కార్డ్". అంటూ ఇచ్చింది మాలిని. కంగ్రాట్స్. అయితే మీరు రిజైన్ చేస్తున్నారా? సితారకు దూరం అవుతారేమో... ఏమాత్రం కష్టపడకుండా తన కోరిక ఫలించి, మాలిని ఉద్యోగం వదలి పోతుందన్న ఆనందంతో అడిగింది బిందు.

"భలేవారే! రిజైన్ చేయడమా? కార్డ్ చూడండి. నా వుడ్బి అమెరికాలోని, ఇదే కంపెనీలో వర్క్ చేస్తున్నారు. అందుకే నేనీ మాచ్కి ఒప్పుకున్నాను.. సితారకు ఏమాత్రమూ దూరం కాను. మరింత దగ్గిర అవుతున్నాను. వస్తా. ఇంకా చాలా పన్లు న్నాయి. ఈ రోజు నుంచే, లీవ్ తీసుకుంటు న్నాను.." అంటూ మాలిని వెళ్ళిపోయింది. బిందూ కళ్ళు తిరిగి ధడాలున తన సీట్లో ఒరిగి పోయింది. ■

## జీవితం

**పు**ట్టుక...
చావు
అంచుల మధ్య గల
వంతెనపై
తాత్కాలికంగా జరిపే
ప్రయాణమే...
జీవితం

**- దాస్యం సేనాధిపతి**